15)రామక్రియ

ప॥ అనుచు నిద్దరునాడే రమడలవలెనే। మొనసి యివెల్లా జూచి మ్రొక్కిరి బ్రహ్మాదులు॥

చ॥ రాముడ పండ్లు నాకు రండు వెట్టరా। యేమిరా యిట్లానె నాకు యిత్తువా నీవు।
ప్రేమపుతమ్ముడగాన పిన్ననే నీకు। యీమాట మఱవకు యిందరా కృష్ణుడా॥

చ॥ యెక్కినవుట్టిపై నన్ను నెక్కించరా వోరి। వుక్కున బడేవు రాకు వద్దురా నీవు।
పక్కున మొక్కేరా నీపయిడికాళ్ళకు వోరి। అక్కతో జెప్పేగాని అందుకొనే రారా॥

చ॥ యెవ్వరు వాడవో సరి నిటు నిలుతమురా వోరి। నివ్వటిల్ల నీవింత నిక్క వొద్దురా।
రవ్వల శ్రీవేంకటాద్రిరాయడనేరా, అయుతే। యివ్వల నీకంటే బెద్ద యిది నీవెఱుగవా॥